బోతే "అక్కర్లేదు Thanks" అని తనతో అని, పక్కమనిషి సీటి స్తే గబుక్కున కూచుంది.

ఆ అమ్మాయి అంత నిర్మొహమాటంగా తనిచ్చిన సీటువద్దని, తక్షణం తన పక్కవాడిచ్చిన స్థలంలో కూచో టంతో-తనకి కొంచెం చిరాకూ, వెనువెంటనే నవ్వూ కలిగి నాయి.

బస్సు కదిలింది. తనపక్కనున్న దిపరమ శత్రువో-రాక్ష సుడో అన్నట్టు ఆ అమ్మాయి తల కిటికీవేపు తిప్పుకుని కూచుంది. తను తిరిగిచూడగా తల్లో ఎర్రగులాబీలేదు. ఏదో వస్తువుపోయినట్టు నలుపక్కలాచూశాడతను. కిందా, పక్కనా వెతగ్గా కాళ్ళవద్ద ఎర్రగులాబీపడివుంది. అదితీసి 'Excuse me' అంటూ చేతికిచ్చాడు.

అమ్మాయి పువ్వు నందుకుంటూ 'Thanks' అంది, కళ్ళల్లోకి చూస్తూ. ఇందాకటికిమల్లే కనుకొలకుల్లో కోపంతో మిళితమైన ఎరుపుజీరలు కనపడలేదు. కళ్ళు స్నేహపూర్వ కంగా నవ్వినట్లనిపించాయి.

పాలమీగడలాంటి తెల్లటిచీరె, నీలిరంగు జాకెట్టూ, చేతినవాచీ, తల్లో ఎర్రగులాబీ, యివన్నీ అందాల పాలవెల్లి అయిన అధునాతన యువతిని జ్ఞప్తికి తెస్తున్నా, వాటి వెనకన ఏదో సౌకుమార్యం, స్వచ్ఛందతా-మనసుకు లీలగా తోచడం మొదలుపెట్టాయి.

బస్ పెట్రోల్ బంక్ కి వచ్చేదాకా, కొనదేలిన ముక్కూ, తీర్చిదిద్దిన కనుబొమలూ, సోగదేరిన కండ్లనీ, తనకి తెలియ

మీతో రఘు వుత్తరంగురించి చెప్పానే, ఆనాడే అతను వాళ్ళ ఊరునుంచీ, నే నిక్కడ నుంచీ రిజిస్ట్రారుకి నోటీస్సిచ్చాం. ఎల్లుండికి డేట్ ఫిక్సప్ అయింది. ఒకే ఒక్క సమస్య మిగిలింది. వుద్యోగం చేసే అవసరం లేదని రఘుకి విడమర్చి చెప్పడం."

నీరజ తన కళ్ళల్లోకి సూటిగా చూస్తోంది. తనలోని వుద్రేకాలనీ, నిరాశల్నీ రోషాల్నీ అన్నీ కప్పెట్టుకుని "wish you good luck" అన్నాడు తను.

"నీరజగారొచ్చే మాటయితే మీ యిద్దరికీ నిక్షేపంగా చాలు. పైన ఏదన్నా కావాలంటే నేను లేనూ? రఘూ— నువ్వు చాలా అదృష్టవంతుడివి. లేవండి, చల్లని పానీయం తాగుదాం" అని లేవదీశాడు.

వారిపెండ్లికి తనూ, రఘు స్నేహితులిద్దరూ సాక్షి సంతకాలు పెట్టారు. రిజిస్ట్రారు చెవులో "ఆ కుఱ్రాడు గొప్ప అదృష్టవంతుడు" అని రహస్యం చెపుదామనిపించింది తనకి.

బీచిలో నీరజ తన పెండ్లివిషయాన్ని గురించి చెప్పిన రాత్రి తనకి దేన్ని గురించీ, వాపోయే వోపికకూడా లేకపోయింది. మనసు ఒకవిధంగా మొద్దుబారిపోయింది. మర్నాడు, తెల్లవారి కాఫీ తాగుతూంటే, ట్రేలో నీరజదస్తూరితో నీలపు కవరు కనపడింది.

My Dear Friend,

బీచిలో మీ ముఖ కవళిక కనిపెట్టాను. ప్రియురాలి దగ్గరకు ప్రేమికుడూ, దేవునిదగ్గరకు భక్తుడూ అహంకారరహితమైన హృదయంతో వెళ్ళాలి. అప్పుడే వారివాంఛలుఫలిస్తాయి.

